GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 09 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 09-09-2024 | పేజీలు : 3

సాత్నాల ప్రాజెక్టు గేట్లు ఎత్తిన అధికారులు

వరదల్లో కొట్టుకుపోయిన రైతు

టీ మీడియా, సెప్టెంబర్ 8,ఆదిలాబాద్:

ఆదిలాబాద్ జిల్లాలో ఆదివారం (సెప్టెంబర్ 8) పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇక్కడి సాత్నాల ప్రాజెక్ట్ గేట్లను ఒక్కసారిగా అధికారులు తెరిచారు. దీంతో వరద నీరు ఉధృతంగా దిగువకు విడుదలైంది. ఈ విషయం తెలియని కొందరు రైతులు వదర నీటిలో చిక్కుకుపోయారు. రైతులతోపాటు పశువులు కూడా పదుల సంఖ్యలో వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఆదిలాబాద్ జిల్లాలో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సాత్నాల ప్రాజెక్టు గేట్లను అధికారులు తెరవడంతో ఒక్కసారిగా వచ్చిన వరద నీరు పెండల్ వాడ వాగులో ఉప్పొంగింది. అయితే అప్పటి వరకూ వాగులో నీరు తక్కువగా ఉండటంతో అటుగా వెళ్తున్న కొందరు రైతులు కొట్టుకుపోయారు. నానాతిప్పలుపడి చివరికి ఎలాగోలా క్షేమంగా బయటపడ్డారు. రైతులతోపాటు అదే వాగులో కొన్ని పశువులు కూడా ఉన్నాయి. వరద దాటికి అవికూడా కొట్టుకుపోయే పరిస్థితి నెలకొంది. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఔషధ మాఫియా సిండి"కే"ట్లు

- రాయితీల పేరుతో ఫార్మసీ ల ప్రోత్సహకాలు
- సర్టిఫికేట్ ఒకరిది షాపు మరొకరిది
- డాక్టర్లు, పరీక్షలు,మందులు వారే

టి మీడియా,సెప్టెంబర్ 8,ప్రత్యేక ప్రతినిధి :

ఫార్మ చట్టలకు విరుద్ధంగా మందుల దందా యదేచ్ఛగా సాగుతోంది. ప్రజల ఆరోగ్యంతో మెడికల్మాఫియాచెలగాటమాడుతున్నారు. మందుల చీటి లేకున్నా ఫరవాలేదు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకపోయినా, మెడికల్ షాపు సిబ్బందే డాక్టర్లుగా వ్యవహరిస్తూ సమస్య చెప్తే చాలు వారే ముందులు ఇస్తున్నారు. ఆ మందు ఈ మందు అనే తేడా లేదు వారికి బ్రాండెడ్ పేంట సంబర్ 2, షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ కు చెందిన స మందులతోపాటు నకిలీ మందులను మెడికల్ దుకాణాలలో యధేచ్ఛగా అమ్ముతున్నారు. ముఖ్యం గా మందులను ఎఆర్ పి కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తూ రోగులను నిలువునా దోచుకుంటున్నారు.అంతేకాకుండా రోగులు కొన్న మందులకు బిల్లు కూడా ఇప్పటం లేదు.తెలుగు రాష్ట్రల్లోని చిన్న పట్టణం మొదలుకొని జిల్లా కేంద్రం ల దాకా అన్ని మెడికల్ షాపుల్లో కొనసాగుతున్నా అడిగే నాథుడుకరువయ్యారు..

అక్రమ విక్రయాలు

రోగులను పరీక్షించి వ్యాధిని నిర్ధారించి వైద్యులు రాసిన మందుల చీటీ ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వాలి. కఎలాంటి ముందుల చీటీ లేకున్నా రోగి తనకున్న రోగం చెప్తే చాలు మ ందులు ఇచ్చేస్తున్నారు.కొంతమంది కంటి,రక్త పోటు,షుగర్ టెస్టు కూడా చేసి రిపోర్ట్ లు,మందులు ఇస్తున్నారు . అమ్మే మందులకు బిల్లులు కూ దా ఇవ్వటం లేదు. ఒకవేళ ఆ మందులు వికటిస్తే తాము అమ్మలేదని బుకాయించ వచ్చన్న ఉద్దేశ్యంతో ఏ దుకాణంలోనూ బిల్లులు ఇవ్వడం లేదు.

బ్రాండెడ్ ముసుగులో నాసిరకం

న డ్రగ్స్ లేకుండానే తక్కువ ఉత్పత్తి వ్యయంతో తయారు చేసిన సెరెండ్ క్వాలిటీ మందులను హెరీల్ సేల్ (మెడి కల్ ఏజెన్సీ) వ్యాపారులు రిటైల్ వ్యాపారులకు అతి తక్కువ ధరకే అమ్ముతున్నారు.అసలు మందుల ధర కంటే ఈమందుల ధరలు దాదాపు 70 శాతం తక్కువ ధరకు మెడికల్ షాపులకు

ఇస్తున్నారని, ఈ నాసీరకం మందుల ను షాపుల నిర్వా హకులు బ్రాండెడ్ మెడిసిన్ పేరుతో అధిక ధరలకు రోగులకు అంటగడుతూ లక్షలు వెనకే సుకుంటున్నారు. కొన్ని ఫార్మాఉత్పత్తి కంపెనీలు తాము తయారు చేసిన మందులను రోగులకు రాసేలా వైద్యుల కు, మందుల దుకాణాల నిర్వాహకులకు నజరానాలు ఇస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి...

సర్టిఫికేట్ ఒకరిది షాపు మరొకరిది

ఫార్టసీ సర్టిఫికెట్ లేకుండానే జిల్లాలో వందల సంఖ్యలో మెడికల్ షాపులు నడుస్తున్నాయి. మెడికల్ షాపును నెలకొల్పాలంటే తప్పనిసరిగా ఔషధ నియంత్రణ శాఖకు దరఖాస్తు అలాగే మెడికల్ షాపు ఏర్పాటుకు ఫార్మసీ సర్టిఫికెట్ అవసరం ఉంటుంది. ఆసర్టిఫికెట్ ఆధార లగానే ఔషధ నియంత్రణ శాఖ అనుమతి ఇవ్వాల నేది నిబంధన. అయితే ఫార్మసీ సర్టిఫికెట్ లేకున్నా, ఇతరత్రా నిబంధనలు పాటించకున్నా అధికారులు మెడి కల్ షాపులకు లైసెన్సులు ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.కొందరు ఫార్మసీ చదివాక ఉన్నత చదువులు చదివే వారి సర్టిఫికెట్లను అద్దెకు తీసుకుని వారి పేరుతో లైసెన్సు కోసం దరఖాస్తు చేస్తున్నారని, తీరా లైసెన్స్ వచ్చాక సదరు ఫార్మాసిస్టు మెడికల్ షాపులో తప్పనిసరి గా ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ ఫార్మాసిస్టుకు బదులు ఇతర వ్యక్తులు, మెడికల్పై ఎలాంటి అవగాహన లేని వారు షాపుల్లో దర్శనం ఇస్తున్నారు. ఇదంతా తెలిసిన డ్రగ్ అధికారులు లైసెన్సు ఇచ్చాక ఆ షాపులపై ఎలాంటి పర్యవేక్షణ చేయకపోవడం వల్లే మెడికల్ మాఫియా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్న ఆరోప ణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. కాగా అధికారుల అవినీతి పల్ల మరి కొందరు మెడికల్ షాపుల నిర్వాహ కులు తమనెవడు అదుగుతారన్న దైర్యంతో మెడికల్ షాపుకు లైసెన్సు తీసుకుని అందులోనే మెడికల్ అండ్ జనరల్ షాపులను సైతం సదువుతూ మూడు ఆరు కాయలుగా సంపాదిస్తున్నారు.

రాయితీల పేరుతో దగా

మెడికల్ షాపుల దోపిడీ ఒకలా ఉంటే.. ఈ మధ్యకాలం లో బడా ఫార్మసీల పేరుతో కొన్ని బ్రాంచులను నెలకొ ల్చుతూ మరొకమైన దోపిడీకి తెరలేపారు. సాధారణంగా మెడికల్ షాపుల్లో ఎంఆర్పి ధరల కంటే ఎక్కువకు మందులు విక్రయిస్తుంటే బడా ఫార్మసీల నిర్వాహకులు రాయితీల పేరుతో దోపిడీ చేస్తున్నారు. బడా ఫార్మసీఖాతాలో జమచేసకుంటున్నారని సమాచారం. ముఖ్యంగా ఈ బ్రాంచుల్లో సైతం ఫార్మసీ చేసిన వారితో ముందుల విక్రయాలు జరపకుండా స్థానికంగా ఉన్న నిరుద్యోగులను అతి తక్కువ వేతనాలకు నియమించురుని ఇటు ఔషధాలపై అటు ఉద్యోగుల జీతాలపై రెండు విధాలుగా ఆదాయం సమకూర్చుకుంటుండగా, అటు కంపెనీలు, ఇటు ఉద్యోగులు కలిసి ప్రజలను దోచుకుం టున్నారు. వీటిలో ఆదాయం ఎక్కువగా వస్తుండడంతో ఒకప్పుడు పెద్ద నగరాలు, పట్టణాలకే పరిమితం అయిన ఓ ఐదా ఫార్మసీ దుకాణాలు ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రారంభించి పల్లె ప్రులను రాయితీల పేరుతో ఆకర్షిస్తూ నిలువు దోపిడీకి గురిచేస్తున్నారు...? వీటిపై పర్యవేక్షణ చేయాల్సిన డ్రగ్ అధికారులు చూద్దామన్నా కనిపించడం లేదు.మందుల కొనుగోలుదారులకు రాయితీ కార్డులు ఇస్తూ కార్డు ఉన్నవారికి రాయితీ ప్రకారం మందుల విక్రయాలు జరుపుతున్నారు. ఇందులో భారీ మోసమే ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. వివిధ కంపెనీల బ్రాం బెడ్ పేరు చెప్పి రెండో రకం మందులను, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలు నిర్ణయించి అందులో10,20శాతం రాయితీలను ప్రకటించి రోగులను మధ్య పెడుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఇందులో పనిచేసే ఉద్యోగులు ఆస్తమానం కంప్యూటర్ పని చేయడం లేదని, డబ్బులు చెల్లించి మందులు తీసుకోవాలని చెప్పి మందుల ధరలో 10శాతం చొప్పున ఇస్తూ తరువాత వెయ్యి దాటాక అందులో కంపెనీ ద్వారా వచ్చే 20,30 శాతం పర్సంటేజీని తమ సొంతదీనిపై అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.(జిల్లాల వారీగా వివరాలు సీరియల్ కథనాల్లో)

రాజకీయలకు కార్యకర్తలుగా జర్నలిస్ట్‌లు

- ఇళ్ల పట్టాల పంపిణీలో సీఎం రేవంత్
- విలువలు దాటితే మేము దాటుతాం..

టి మీడియా,సెప్టెంబర్ 8 హైదరాబాద్: రవీంద్రభారతిలో జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కొంతమంది జర్నలిస్ట్‌లు రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

జర్నలిస్ట్‌లు హద్దులు దాటి వ్యవహారించకూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు, కొన్ని పత్రికలు చాలా చిల్లర రాతలు రాస్తున్నారని విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు.

విలువలు దాటితే మేము దాటుతాం.కొంతమంది జర్నలిస్టులు చీఫ్ మినిస్టర్‌ను చిప్ మినిస్టర్ అంటూ కుర్చీకు ఉన్న గౌరవం పోగొడుతున్నారు. వ్యక్తి నచ్చక పోవచ్చు వ్యవస్థలో గౌరవప్రదమైన పదవికి అయిన విలువ ఇవ్వాలి. ఎదుటి వాళ్లు విలువలు దాటితే మేము దాటుతాం. అక్రిడిడేషన్ విషయంలో ఈసారి కచ్చితంగా నిబంధనలు ఉంటాయి. జర్నలిస్ట్‌లకు పార్లమెంటరి పార్టీ వ్యవస్థలో చాలా గౌరవ మర్యాదలు ఉంటాయి. ఇక్కడ ఉన్న వారు ఎలా ఉన్నారో ఆలోచన చేయాలి. కొన్ని సందర్భాల్లో చిట్‌చాట్‌లను సైతం ఇంకొకలాగా రాస్తున్నారు. గతంలో గాంధీ భవన్‌లో సన్నిహితంగా మాట్లాడిన మాట్లలను రికార్డు చేసిన సందర్భలు ఉన్నాయి. అందుకోసమే జర్నలిస్ట్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి వస్తుంది. ఆరోగ్య శ్రీ కార్డుల విషయంలో ఎవరికి ఎలాంటి అపోహలు అవసరం లేదు" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.బిలి

11 వందల మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

సమాజంలో జర్నలిస్ట్‌ల సమస్యలను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆనాడే గుర్తించారని తెలిపారు. 11 వందల మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం సంతోషమని చెప్పారు. జర్నలిస్ట్‌ల సమస్యలను పరిష్కరించడంలో కొంతమంది బాధ్యతగా వ్యవహరించలేదని అన్నారు. రాష్ట్ర విభజన లాంటి అంశాన్నే కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు తమ ప్రభుత్వంలో పరిస్కరిస్తామని హామీ ఇచ్చారు.

రాజకీయాలపై సరైన అభిప్రాయం లేదు

ఫైళ్లు తెప్పించుకునే సాంస్కృతి తమ విదానం కాదని చెప్పారు. అది రెగ్యులర్?గా జరిగే ప్రక్రియ అని వివరించారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న దాని పరిష్కారానికి మాత్రమే తాము పని చేస్తామని అన్నారు. వృత్తి పరమైన గౌరవాన్ని మనకు మనమే పెంచుకోవాలని అన్నారు. రాజకీయాలపై సరైన అభిప్రాయం ప్రజల్లో లేదని చెప్పారు. రాజకీయాలు అన్న రాజకీయ నాయకులు అన్న ప్రజల్లో చిన్న చూపు ఉందని తెలిపారు. కేవలం కుటుంభ సభ్యుల కోసం పని చేస్తారనే అపవాదు ఉందని అన్నారు. గతంలో అసెంబ్లీ సమావేశాలు జరిగినప్పుడు లోపలికి వెళ్లే అవకాశం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి కార్యాలయంలోకి వెళ్లే అంశం దేవుడేరుగు అని విమర్శించారు.

గతంలో సెక్రెటరీయేట్‌కు వెళ్లే పరిస్థితి లేదు

సిద్ధాంత పరమైన అంశాల కోసం మాత్రమే అప్పట్లో రాజకీయ పార్టీలు, పత్రికలు పెట్టుకున్నాయని చెప్పారు. దీనికి నిదర్శనం కమ్యూనిస్టులు పార్టీలని తెలిపారు. గతంలో సెక్రెటరీయేట్?కు ప్రజా ప్రతినిధులు తాము వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. ఈరోజు జర్నలిస్ట్‌లు సైతం సచివాలయంలోకి వెళ్లవచ్చని అన్నారు.బిలి

రాద్ధాంతం సృష్టిస్తున్నారు

కొంతమంది జర్నలిస్ట్ మిత్రులు సెక్రెటరీయేట్‌లో అనవసర రాద్ధాంతం సృష్టిస్తున్నారని ఆరోపణలు చేశారు. అలాంటి జర్నలిస్ట్‌లకు విలువ లేదని స్పష్టం చేశారు. ఎవరిని చూసిన తాము యూట్యూబ్ అంటున్నారని. కొందరు ఇంకేదో అంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. జర్నలిస్టులకు ఇళ్లు కేటాయించాలని గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. అయితే, ఇళ్ల స్థలాల కోసం ఏళ్ల తరబడి ఇళ్ల స్థలాల ఎదురు చూసిన జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో 73 మంది నిజాన్ని చూడక ముందే కన్నుమూశారని రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఫ్యూచర్ సిటీలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు, హెల్త్ కార్డులు ఇచ్చే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇది ప్రజల ప్రభుత్వం..

- బాధితుల కోసం ఎంత ఖర్చైనా వెనుకడం
- జిల్లాను ముంచెత్తుతున్న వర్షాలు
- భారీగా ముంపుకు గురైన పొలాలు ,ఇండ్లు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం పర్యటన

టీ మీడియా, సెప్టెంబర్ 8, ఖమ్మం బ్యూరో:

ఖమ్మం జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలతో జిల్లా మొత్తం అతలాకుతలం ఆవుతుంది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న ప్రజలను పరామర్శించడంలోనూ వారి కష్టాలు తెలుసుకోవడంలోనూ వారి ఇబ్బందులు తీర్చేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. అత్యంత సాహసోపేతంగా ముందుకు సాగారు. అడుగడుగునా బాధితులకు భరోసా కల్పిస్తూ.. అధికారులకు ఆదేశాలు ఇస్తూ ముందుకు వెళ్లారు. గండ్లు పడ్డ రహదారి గోడ పైనుంచి ముందుకు వెళుతూ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. శనివారం రాత్రి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఖమ్మం జిల్లా కేంద్రంలో నేరు ప్రభావిత ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను పరిశీలించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆహారం వైద్యం మంచినీళ్లు అందుతున్న తీరుపై ఆరా తీశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంత ఖర్చు అయినా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం 24 గంటలు పనిచేస్తుందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బొక్కల గడ్డ పునరావాస కేంద్రం, మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మరో మన రాష్ట్ర కేంద్రాల్లో డిప్యూటీ సీఎం ఏర్పాట్లను పరిశీలించారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఖమ్మం అర్బన్ మండలం, దోమసాలాపురం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. మున్నేరు కాల్వకు క్రమక్రమంగా వరద పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, చుట్టుపక్కల ప్రజలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను ఆదేశించారు. వారి పరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

నియోజకవర్గంలో విస్తృత పర్యటన

భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన చేశారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి వరద బాధితులకు భరోసా ఇచ్చారు.. దెబ్బతిన్న ప్రాంతాల్లో సాహసోపేతంగా పర్యటించారు. దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలు , చెరువుల పునర్నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన మృతి చెందిన రెండు బాధ్యత కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఆదివారం ఉదయాన్నే ముదిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.. తదుపరి చిరుమర్రి గ్రామంలో వరద నష్టం ప్రాంతాల్లో పరిశీలించారు. ముదిగొండ మండలం కమలాపురంలో నీట మునిగిన జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఆరడుగుల మేర మట్టితో నింపాలని, చదువులో దెబ్బతిన్న కాలువను పునర్ నిర్మించాలని ఆదేశించారు. అయ్యవారిపల్లె, వల్లభి గ్రామాల్లో తెగిన చెరువు కట్టలు నీట మునిగిన పంట పొలాలను తెగిపోయిన రోడ్డును పరిశీలించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు అంచనాలు రూపొందించాలని, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. చింతకాని మండలం మత్కేపల్లి నామవరం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గట్టు బంధం చెరువు ప్రవాహం వల్ల మతికేపల్లి తిరుమలాపురం రహదారి మీద భారీగా గండ్లు ఏర్పడ్డాయి రోడ్డు ఎక్కడికక్కడికి కోతకు గురైన రోడ్డును పరిశీలించారు. వాగుల నుంచి వంకల నుంచి ఉద్ధతంగా ప్రవహిస్తున్న నేటితో చెరువులు ఎక్కడికి అక్కడికి కట్టలు తెగతున్నాయి. తుమ్మలమ్మ చెరువు, మూడు నేరేడు చెరువులు, చిన్నగోపతి, లచ్చగూడెం, నల్ల చెరువులకు వరద పోటెత్తడంతో మ తికేపల్లి గచ్చిబండ్గం వద్ద ఆ నీళ్లు పొంగిపొర్లుతున్నాయి. ఒకవైపు భారీ వర్షం కురుస్తున్న పరిస్థితులు

ప్రమాదకరంగా ఉన్న వీటన్నింటినీ తోసి రాజని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయా ప్రాంతాలను నేరుగా వెళ్లి పరిశీలన చేశారు.వరద ఉధృతికి జరిగిన మొత్తం నష్టాన్ని వెంటనే అంచనాలు వేసి నివేదికల సిద్ధం చేసి పంపాలని ఉన్నతాధికారులను ఉప ముఖ్యమంత్రి మట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. మతికేపల్లి గ్రామంలో గురైన ఇండ్లను కూడా ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరిశీలించారు. మధిర మండలం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం భవన మరమ్మతులు, వైద్య సామాగ్రి, డాక్టర్ల నియామకానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధుర మండలం చిలుకూరు పరిధిలో వైరా, కట్టలేరు కలిసి ఉధృతంగా రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోడ్డుపై రెండు అడుగుల ఎత్తులో నీళ్లు ప్రవహిస్తున్న ముఖ్యమంత్రి రోడ్లపై నడుచుకుంటూ పరిశీలించారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయి కన్నుమూసిన మధుర నియోజకవర్గం లోని దెందుకూరు గ్రామవాసి నన్నెబోయిన పద్మావతి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పక్షాన ఐదు లక్షల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం అందజేశారు. ఇదే తరహాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయి మృతి చెందిన ఎర్రుపాలెం మండలం భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబానికి 5 లక్షల చెక్కును డిప్యూటీ సీఎం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

బాధితులనుండి నిరసన

అదనపు డిజాస్టర్ నిధులు తీసుకువస్తా:హామీ

టీ మీడియా, సెప్టెంబర్ 8, ఖమ్మం బ్యూరో:

జిల్లాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పర్యటిస్తున్న కిషన్ రెడ్డికి వరదలకు తాము సర్వం కోల్పోయినా కేంద్రం నుంచి తమకు ఎలాంటి సహాయ సహకారాలు అందలేదని నిలదీశారు వరద బాధితులు .దీంతో పొంగులేటి వారికి నచ్చ జెప్పారు అనంతరంకిషన్ రెడ్డి, , పొంగులేటి , ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఖమ్మం బాధితుల కోసం అదనపు డిజాస్టర్ నిధులు తీసుకువస్తానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు.వరద ప్రాంతాల్లో ప్రజల పరిస్థితి దయనీయంగా ఉందని..వరద బాధితులు కష్టాల్లో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వరద బాధితులను తప్పకుండా ఆదుకుంటుందని%% క్షణాల్లో వచ్చిన భారీ వరద తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని వెల్లడించారు.స్టేట్ డిజాస్టర్ నిధులతో వరద బాధితులను ఆదుకోవాలని..ఇది ప్రకృతి వైపరీత్యం. కలిసికట్టుగా అందరూ నడవాలని కోరారు. మరోసారి తుఫాన్ ముప్పు నేపథ్యంలో అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని.. పార్టీ తరఫున వరద బాధితులకు తాత్కాలికంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు.వరద బాధితులను ఆదుకోవడానికి సామాజిక సంస్థలు స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలని.. రాష్ట్ర ప్రభుత్వ నుండి నివేదిక వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో నిధులు అందిస్తామని ప్రకటించారు. ఎస్ డి ఎఫ్ నిధులను గత ప్రభుత్వం సరిగ్గా వినియోగించుకోలేదు.. యుటిలైజేషన్ సర్టిఫికెట్ కూడా ఇవ్వలేదని తెలిపారు.అంతకుముందు ఖమ్మం ధంసలాపురంలోని ఓ ఫంక్షన్ హాల్ లో వరద బాధితులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.

నివాసం ఉంటున్నఇళ్లను కూల్చబోం

హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రకటన

టీ మీడియా, సెప్టెంబర్ 8, హైదరాబాద్

నగరంలో అక్రమ నిర్మాణాలు, చెరువులు, పరిధిలో కట్టిన బిల్డింగులపై హైడ్రా చర్యలు తీసుకుంటోంది.. అటు బౌరంపేట.. ఇటు బోరబండ.. కబ్జాలు, అక్రమ కట్టడాలు.. అడ్డదారిలో అనుమతులు తీసుకొచ్చి కట్టిన బిల్డింగులన్నింటిని హైడ్రా కూల్చివేస్తోంది.. ఆదివారం ఉదయం నుంచి బోరబండ సున్నం చెరువు దగ్గర కూల్చివేతలు జరుగుతున్నాయి. తమ భవనాలను కూల్చొద్దంటూ కొందరు బాధితులు అక్కడికి వచ్చి నిరసన తెలిపారు. దీంతో అక్కడి నుంచి వారిని పోలీసులు తరలించారు. కాని అక్కడ ఉన్న చిన్న గుడిసెలు, షటర్లు కూడా హైడ్రా కూలగొట్టడంతో అక్కడ నివసించే వారు ఒక్కసారిగా వచ్చి పెట్రోల్ పోసుకుని నిరసన తెలిపారు. బోరబండ సున్నం చెరువు పరిధిలో కట్టిన బిల్డింగులను కూల్చేస్తోంది హైడ్రా. సున్నం చెరువు విస్తీర్ణం 26 ఎకరాలు అందులో.. దాదాపు ఐదు ఎకరాల్లో కబ్జా జరిగిన బిల్డింగ్స్‌తోపాటు.. షెడ్లు, బౌండరీ గోడలు కూల్చేస్తున్నారు. పదుల సంఖ్యలో నిర్మించిన షేడ్లను జేసీబీల సాయంతో తొలగిస్తున్నారు. అయితే కొందరు యజమానులు హైడ్రా కూల్చివేత ప్రదేశాలకు చేరుకుని తమ బిల్డింగులు కూల్చవద్దని వేడుకున్నారు. తమ దగ్గర అన్నిరకాల డాక్యుమెంట్లు ఉన్నాయంటూ.. పరిధిలో ఉన్నా.. రీసర్వే కోసం హైకోర్టులో

మిగతా 3లో..

పాడు పనులకు అడ్డాగా లాడ్జీలు

- కేసులైన మారని యాజమాన్యం తీరు

టి మీడియా, సెప్టెంబర్ 8,మంచిర్యాల:

సింగరేణి ఖిల్లా మంచిర్యాల జిల్లా మళ్లీ పాడు పనులకు అడ్డాగా మారుతోంది. పోలీసులు ఫోకస్ పెట్టినా.. వరుస కేసులు నమోదు చేస్తున్నా మంచిర్యాల జిల్లా కేంద్రంలో మాత్రం కొందరిలో అస్సలు మార్పు రావడం లేదు. ఆ సుఖం కోసం జైలు ఊచలు లెక్కపెట్టినా నో ప్రాబ్లం అన్నట్టుగా తీరు కనిపిస్తోంది. నెల రోజులుగా ఇందుగలడు అందు లేడు అన్నట్టుగానే క్రైం కేసులు నమోదవుతూ ఉంటే.. విచ్చలవిడితనంతో చేస్తున్న వ్యభిచార కేసుల సంఖ్యే ఎక్కువగా ఉన్నట్టు పోలీసుల కేసుల లెక్కలు చెపుతున్నాయి. జిల్లా కేంద్రంలోని ఓ లాడ్జ్ అయితే ఆ వ్యవహారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారినట్టు గుర్తించిన పోలీసులు వరుసగా విటులను అరెస్ట్ చేస్తూ కేసులు నమోదు చేసిన సీన్ లో మాత్రం ఏ మార్పు రావడం లేదంట.మంచిర్యాల జిల్లా కేంద్రం బెల్లంపల్లి చౌరస్తా లోని ఓ లాడ్జిలో విచ్చలవిడిగా వ్యభిచార రంకు సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఒక్కొక్కరుగా వస్తే నో ఎంట్రీ.. జంటగా వస్తేనే ఎంట్రీ అంటూ బంపర్ ఆఫర్ ఇస్తోంది సదరు లాడ్జి యాజమాన్యం. గంటకు ఇంతా అంటూ ఏకంగా రేట్లు కూడా పిక్స్ చేసిన లాడ్జి ఓనర్ ఆఫర్ తో డే అండ్ నైట్ ఆ లాడ్జి కిటకిటలాడుతోంది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు గత రెండు నెలల క్రితం లాడ్జిపై దాడి చేసి విటులను అరెస్ట్ చేశారు. అయినా లాడ్జిలో సీన్ మారలేదు. మళ్లీ అదే స్టైల్ లో వ్యవహారం సాగడంతో సీరియస్ గా తీసుకున్న పోలీసులు మరోసారి రైడ్ చేసి ఆరు జంటలను అదుపులోకి తీసుకున్నారు. ఆరుగురు విటులతో పాటు లాడ్జి మేనేజర్‌ను అరెస్టు చేసి, ఓనర్ మీద కేసు సైతం పెట్టారు. అమ్మాయిలను సఖి సెంటర్‌కు తరలించారు.మంచిర్యాల పట్టణానికి చెందిన సిరిపురం శ్రీనివాస్ బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో సాయినాథ్ రెసిడెన్సీ అనే లాడ్జిను నిర్వహిస్తున్నాడు. ఇందులో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో మూడు రోజుల క్రితం లాడ్జి మీద దాడి చేయగా ఆరు జంటలు పట్టుబడ్డాయి. విటులు సుంకరి శివయ్య (ఆకెనపల్లి, బెల్లంపల్లి), మందాల శివ ఆశిష్ (గోదావరిఖని), గోస్కుల ప్రశాంత్ (వెల్గటూర్), ఆకుల ప్రశాంత్ (గోదావరిఖని), రౌతు కార్తీక్ (గోదావరిఖని), తిరుపతి (లక్సెట్టిపేట) అనే వ్యక్తుల ను అరెస్టు చేశామన్నారు మంచిర్యాల సీఐ బన్సీలాల్. లాడ్జిలోని రూముల్లో మహిళలతో రెండు గంటలు గడపడానికి లాడ్జి మేనేజ్‌మెంట్ రూ.1,100 వసూలు చేస్తోందని.. డబ్బులు తీసుకొని వ్యభిచారాన్ని ప్రోత్సహిస్తున్నట్టు విచారణలో తేలిందన్నారు సీఐ. మేనేజర్ మోటం జనార్దన్‌ను సైతం అరెస్టు చేశామని తెలిపారు.

అగమ్య గోచరంగా గ్రామపంచాయతీ

పారిశుద్ధ్యం లోపం

టీ.మీడియా,సెప్టెంబర్8,చింతూరు:

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని ప్రధాన గ్రామ పంచాయతీ అయినా చింతూరు పంచాయతీలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. గ్రామంలో త్రాగునీరు లేదు వీధిలైట్లు లేవు ఏనాడూ డ్రైనేజీలు పూడిక తీసిన దాఖలాలు లేవు. వీధి రహదారులు అయితే ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న నాధుడే లేరు. అలాగే చింతూరులో ఆర్ డబ్ల్యూఎస్ స్కీం లేకపోతే చింతూరు ప్రజలకి త్రాగు నీరు ఉండేదే కాదు. ప్రధానంగా పంచాయతీకి ఉన్న మోటర్లు పైప్ లైన్లు లీకులు , గేట్ వాళ్లు లీకులు అయ్యి త్రాగునీరు కలుషితమవుతుంది. అసలే వర్షాకాలం అందులో ప్రతి ఒక్క ఇంట్లోనూ విష జ్వరాలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూప్రబలే అవకాశం ఉంటుంది ఇలాంటి సమయంలో పంచాయతీ కలుషిత నీరు తాగి ప్రజలు ఇబ్బంది పడకముందే అధికారులు పట్టించుకోగలరని మండల హెడ్ క్వార్టర్స్ కి తాగునీరు లేకపోతే మరి మిగిలిన గ్రామాల పరిస్థితి ఏమిటని పంచాయతీకి అభివృద్ధికి వచ్చిన నిధులు ఏమయ్యాయని ఇంటి పన్నులు, మంచినీటి బిల్లులు, సంతపాట డబ్బులు ఏమవుతున్నాయని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చింతూరు బీసీ కాలనీ,గొల్లబజారు, ఎస్టి కాలనీ లో కనీసం రహదారులు లేక బురదలో నడుచుకుంటూ తిరుగుతున్నారు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు కనీసం పంచాయతీ సెక్రెటరీ వారు ఈ బురద ఉన్నచోట బ్లీచింగ్ జల్లించిన దాఖలాలు లేవు. రోడ్లు ఎలాగో వెయ్యరు కనీసం రోగాలు బారిన పడకుండా చూసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. వెంటనే బీసీ కాలనీలో అలాగే మిగిలిన కాలనీలో బ్లీచింగ్ జల్లించి దోమలకు ఫాగింగ్ చేయించాలని, చింతూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ ముందు ఉన్నటువంటి బీసీ బాలికల వసతిగృహం ముందు చిమ్మ చీకటితో పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని కనీసం వీధిలైట్లు వెయ్యమని నాయకులు ఎన్నిసార్లు చెప్పినా పంచాయతీ అధికారులు పట్టించుకోను కూడా లేదు.ఇప్పటికి చిమ్మ చీకటిలో బి సి హాస్టల్ విద్యార్థినిలు.ఇటీవల కాలంలో బీసీ హాస్టల్ గేట్ ముందు ఆకతాయిలు బీర్లు తాగి సీసాలను అక్కడే వదిలేసారు..దయచేసి పిల్లలు తిరుగుతున్న మార్గం లో లైట్స్ వేపించగలరు అని విద్యార్థినులు వేడుకుంటున్నారు.

బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలి

- బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు

టీ మీడియా, సెప్టెంబర్ 8,వనపర్తి బ్యూరో :

తెలంగాణ సచివాలయం పైన, కెసిఆర్ నిర్వహించిన నవగ్రహ యాగం పైన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలనివనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి హెచ్చరించారు.దీని మీద స్పందించని సీఎం రేవంత్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పి, కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ , సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలి అని బిఆర్ఎస్వి కోఆర్డినేటర్ హేమంత్ కోరారు. సునీల్ వాల్మీకి మాట్లాడుతూత్రి కేసీఆర్ తలపెట్టిన నవగ్రహ యాగం మీద హేళనగా ఎగతాళిగా మాట్లాడడం హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయి సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసిన బండి సంజయ్ కి, రేవంత్ కి ఇంకా కూడ బుద్ధి రాలేదు, చట్టాల పట్ల, న్యాయవ్యవస్థ మీద ఏ మాత్రం అవగాహన, గౌరవం లేని వారికి బీజేపీ కాంగ్రెస్ అధిష్టానాలు కేంద్ర మంత్రి పదవి, సీఎం పదవి ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారు.మీ కేంద్ర పదవులను రాష్ట్ర సంక్షేమానికి రాష్ట్ర సుభిక్షానికి ఉపయోగపరిచే విధంగా మీ అలంకారమైనటువంటి పదవులు వినియోగించుకోవాలని బీఆర్ఎస్వి కో ఆర్డినేటర్ హేమంత్, చిట్యాల రాము, బిఆర్ఎస్ సోషల్ మీడియా యువజన విద్యార్థి విభాగం నుండి రఘు బంగలే, మోహన్ కుమార్ యాదవ్, వి విజయకుమార్, అడ్వకేట్ రాజు సాగర్, అలీమ్, తోట శ్రీను, నాగరాజు, లక్ష్మన్న గౌడ్, శివ గౌడ్, వజ్రాల రమేష్ పాల్గొన్నారు.

కలయిక వాకర్స్ క్లబ్ వరద బాధితులకు సహాయం

టీ మీడియా, సెప్టెంబర్ 8,మధిర:

పట్టణంలో హస్నా తుఫాన్ కారణంగా హనుమాన్ కాలనీ మరియు ముస్లిం కాలనీ వరద ముంపునకు గురైనాయి, వరద కారణంగా చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయి వారికి సహాయం అందిద్దామని మంచి ఆలోచనతో కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల బాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుల ఆర్థిక సహాయంతో ఆత్కూరు గ్రామంలోని తునికిపాడు రోడ్ లో ఉన్న ఇలాన్ ఆగ్రో కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫీస్ లో వరద బాధితులకు వంట సామాన్లు ,దుప్పట్లులిపంపిణీ చేశారు ఈ సందర్భంగా బాల కోటేశ్వరావు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమానికి ఆర్థికంగా చేయూతనిచ్చిన క్లబ్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపి, ఇలాంటి సేవా కార్యక్రమాలకు కలయిక వాకర్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో వేమూరి సునీల్ కుమార్, కటికల సీతారామరెడ్డి, కాజా శ్రీనివాసరావు, టీవీ రెడ్డి, దిరిశాల జగన్మోహన్రావు, చావలి రామరాజు, వనమా పూర్ణచంద్రరావు, రంగా శ్రీను, అమరా నాగేశ్వరరావు, కేతేపల్లి శ్రీనివాసరావు, ఇరుకుల సురేష్, ఇరుకుల నాగేశ్వరరావు, యార్లగడ్డ నరసింహారావు, నాగు బండి వంశీ, కలవారి బ్రహ్మం, కన్య ధార చంద్రశేఖర్, మైలవరపు వీరభద్రరావు, చెరుకూరి కృష్ణారావు, నేరెళ్ల శ్రీనివాసరావు, వంగూరి గోపి, తమ్మారపు శ్రీనివాసరావు, చిట్యాల శేషు, వేములపల్లి శ్రీనివాసరావు, మహంకాళి శ్రీనివాసరావు, మిరియాల వెంకటరమణ గుప్తా, బోనాల నాగేశ్వరరావు, చిన్నం శ్రీనివాసరావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, మేడిశెట్టి రమేష్, షేక్ నాగుల్ మీరా, పబ్బతి జగదీష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొలువు దీరిన గణనాథుడు

- శ్రీరంగపురం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆర్ నరేందర్ రెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 8, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా శ్రీరంగపురం మండలం నాగరాల గ్రామం మొదటి సెంటర్ లో ఎస్సీ కాలనీలో కొలువు దీరిన గణనాథుడు. వినాయక చవితి సంద ర్భంగా ఎస్సీ కాలనీలో గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. గణనాథుడికి ఏర్పాటు చేసిన మండపంలో విగ్నేశ్వరుడు కొలువు దీరాడు. ఈ సందర్భంగా కాలనీ వాసులు విగ్నేశ్వరుడి ప్రతిమకు ప్రత్యేకంగా అంలకరించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగపురం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆర్.నరేందర్ రెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ నిర్మల రాధాకృష్ణ , యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కేశపాగ చందుకాలనీ వాసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులకు అవార్డులు

- పలుస శంకర్ గౌడ్

టీ మీడియా, సెప్టెంబర్ 8,వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న సోదర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఉద్యోగ ఉపాధిలో భాగంగా ప్రైవేటు విద్యా సంస్థలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మీ సేవలు అమూల్యమైనవి పారితోషికమే పరమావధిగా కాకుండా విద్యార్థుల శ్రేయస్సు కోసం అంకిత భావంతో పనిచేస్తూ మీరు స్ఫూర్తివంతంగా నిలుస్తున్నారు. ప్రతిభావంతంగా పాఠ్య బోధన చేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలలోని ఉపాధ్యాయులను గత రెండు సంవత్సరాలుగా సాహితీ కళా వేదిక ఘనంగా సన్మానిస్తోంది. ఆ క్రమంలో ఈ సంవత్సరం కూడా మిమ్మల్ని సన్మాని%శీ%చుకోవాలనుకుంటుంది. కాబట్టి మీ వివరాలను ఈ నెల(సెప్టెంబరు)15వ తేదీలోగా క్రింది వాట్సాప్ నెంబర్ కు పంపగలరని పలుస శంకర్ గౌడ్ అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా తెలిపారు. వివరాలు పంపాల్సిన ఫోన్ నెం:వి.రాజేంద్రచారి, 93474 25998బీ 90529 49644.

హైదరాబాద్‌లో భారీ వర్షం...

- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

టీ మీడియా, సెప్టెంబర్ 8,హైదరాబాద్:

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా హైదరాబాద్‌లో ఆదివారం పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. చైతన్యపురి, చంపాపేట్, మలక్‌పేట్, నాంపల్లి, కోఠి, అబిడ్స్, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, మియాపూర్, చందానగర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, జూబ్లీహిల్స్, బోరబండ, మధురానగర్, జగద్గిరిగుట్ట, షాపూర్‌నగర్, జీడిమెట్ల, తదితర ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల వరదనీరు రోడ్లపైనే నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై వరద నీరు నిలిచిపోవడంతో.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తమైంది. భారీ వర్షం పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

టీ మీడియా, సెప్టెంబర్ 8, రామకృష్ణాపూర్:

రామకృష్ణాపూర్‌లో ఇటీవల అనారోగ్యంతో గజ్జెల చంద్రశేఖర్ మృతి చెందాడు.ఈ విషయాన్ని తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు జడ్పీ హైస్కూల్? లో 1990%-%91 సంవత్సరంలో పదోతరతి బ్యాచ్? విద్యార్థిని, విద్యార్థులు విరాళాలు సేకరించారు. పదివేల రూపాయలని మృతి చెందిన తోటి స్నేహితుని కుటుంబానికి ఆదివారం ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్ననాటి దోస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాథులకు విశేష పూజలు

- ఆకట్టుకుంటున్న ప్రతిమలు..
- ఎస్సై ఎన్ .రామ్మోహన్ పర్యవేక్షణ..

టీ మీడియా, సెప్టెంబర్ 8, మహానంది:

మహానంది మండలంలోని గ్రామాల్లో గణనాథులను మండపాల్లో కొలువుదిర్చి, గణనాథులకు ప్రత్యేక పూల అలంకరణ చేసి, ప్రజలు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పలు రూపాల్లో రూపుదిద్దుకున్న బొజ్జ గణపయ్య ప్రతిమలు ఆకట్టుకుంటున్నాయి. ఏకదంతుని మండపాలతో ఊరూవాడా కోలాహలంగా మారింది. మండలంలోని గ్రామాల్లో వినాయక మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామాల్లో ప్రసాదా వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గణనాధునిని కొలువుతీర్చారు. శనివారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాధునికి పూల అలంకరణలు చేసి,ఆలయ కమిటీ, శ్రీ సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సురేష్ గణనాధునికి సంకల్పం, వ్రత, మహా మంగళ హారతులు, మహా నైవేద్యం, తదితర విశేష పూజలు నిర్వహించారు.ఉదయం నుంచి భక్తులు దేవాలయాలకు వెళ్లి గణనాథుని దర్శించుకొని, అర్చకులు నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. అలాగే మహానంది క్షేత్రంలో వెలిసిన విఘ్నేశ్వరునికి చవితి వ్రతం ఆలయ ఏఈవోలు వెంకటేశ్వర్లు, మధు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ వేద పండితులు గణపతిపూజ, పుణ్యాహవాచనం, మూలగణపతికి ప్రత్యేక అభిషేకం,పత్రిపూజ, గరికపూజ, వ్రతకథాశ్రవణం పూజలు వైభవంగా నిర్వహించారు. మండలంలోని గ్రామాల్లో ఆదివారం రెండవ రోజు భక్తిశ్రద్ధలతో గణనాథులకు ప్రత్యేకంగా పూల అలంకరణాలు చేసి, పూజలు నిర్వహించారు. గ్రామాల్లో వినాయక చవితి పర్వదిన సందర్భంగా, ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లోని విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. 5,3 రోజులు పూజలు అందుకున్న గణనాధులను మహానందిలోని అయ్యన్నగర్, గాజులపల్లె తెలుగుగంగ కాలువలలో ఊరేగింపుతో వెళ్లి నిమజ్జనం చేస్తారు. మండలంలో గణపతి పూజలకు అవసరమైన పూజా సామగ్రి అమ్మకాలు జోరుగా సాగాయి.

సొంత ఖర్చులతో సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టిన సొసైటీ చైర్మన్ తుపాకుల

- 5 సంవత్సరాల వరద సమస్యకు పరిష్కారం
- సొసైటీ చైర్మన్ ఎలగొండకు జేజేలు పలుకుతున్న డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు

టీ మీడియా, సెప్టెంబర్ 8, ముదిగొండ :

ముదిగొండ మండల పరిధిలోని వనంవారి కిష్టాపురం గ్రామంలో గత 5 సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ వాసులు ఎదుర్కొంటున్న వరద సమస్యకి పరిష్కారం నోచుకుంది ఎన్నో సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు వరదలకు గురవుతూ ఆ కాలనీ వాసులకి ఆర్థికంగా ఆస్తి నష్టం వాటిల్లుతుంది దీనికి ప్రధాన సమస్య బస్టాండ్ సెంటర్ నుంచి డబుల్ బెడ్ రూమ్ కాలనీ దిగువ భాగాన ఉండడం వల్ల వచ్చే వరద నీరు మొత్తం డబుల్ బెడ్ రూమ్ కాలనీ కి చేరడంతో భారీ వర్షాలతో వరద పోటెత్తడంతో ఇళ్లు మునుగుతూ నానా ఇబ్బందులకు గురవుతున్నారు.. ఎన్నో సంవత్సరాలుగా ఈ సమస్యకు పరిష్కారం దొరకకపోవడంతో వాస్తవ పరిస్థితులను గమనించి ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు తానే స్వయంగా దగ్గర ఉండి మరీ ముదిగొండ మండల సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి తన సొంత ఖర్చులు సుమారు లక్ష యాభై వేల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకి శాశ్వత పరిష్కారంగా సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టారు.. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన తుపాకులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వనంవారి కిష్టాపురం డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు.. ఈ కార్యక్రమంలో ముత్తారం ఎంపీటీసీ దమ్మలపాటి సరస్వతి,తీగల దేవేంద్రం, పనితి పుల్లయ్య,ప్రవీణ్, కర్లపూడి రంగ,గ్రామ పంచాయతీ సెక్రటరీ దామోదర్, నాగులు, గోదా నరేందర్ తదితరులు ఉన్నారు.

బచ్చల నంద స్ఫూర్తితో పోరాటాలు

టీ మీడియా, సెప్టెంబర్ 8,కారేపల్లి :

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బచ్చల నంద స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో బచ్చల నంద 15వ వర్ధంతి ని నిర్వహించారు. ఈసందర్భంగా వల్లబోయిన కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో కే.నరేంద్ర మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని చీమలపాడు ప్రాంతంలో ఉధృతం చేయటం కోసం చంద్రగొండ మండలం నుండి వచ్చి పార్టీ అప్పచెప్పిన పనిని బచ్చల నంద నిర్వహించారని అన్నారు. సాయుధ పోరాటం విరమణ అనంతరం వెట్టి, జీతగాళ్ల పోరాటం, పోడు, కూలీరెట్ల పోరాటాలల్లో కీలక భూమిక పోషించిన బచ్చల నంద సీపీఐ(ఎం) నిత్యం పరితపించారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎలాంటి పాత్ర లేని బీజేపీ చరిత్ర వక్రీకరించి పోరాట చరిత్రలో మతతత్వాన్ని జప్పించాలని దృష్ట పన్నాగం పన్నుతుందన్నారు. సాయుధ పోరాటం కులమతాలకు అతీతంగా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతు, కూలీలు ఐక్యం పోరాడారన్నారు. అంతకు ముందు పార్టీ పతాకాన్ని బాజుమల్లాయిగూడెం మాజీ సర్పంచ్ కరపటి రాంబాయి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు మన్నెం బ్రహ్మయ్య, సూరభాక సర్వయ్య, బచ్చల బుజ్జమ్మ, బచ్చల వెంకన్న, ధరావత్ వినోద్, గుగులోతు రవి, బానోతు శివ, చిలక వెంకటేష్, బచ్చల నంద కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న చిన్నారెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 8,వనపర్తి బ్యూరో :

అమరచింతలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన ప్రారంభోత్స వంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి .రమేష్ రెడ్డి ఐపీఎస్ ఐజి అమరచింత లో తన సొంత నిధులతో ప్రభుత్వ ఉన్నత పాఠ శాలను నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి రమేష్ రెడ్డి తన సొంత నిధులతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను నిర్మించినందుకు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ డి.కే అరుణ, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 8, మహానంది:

వినాయక నిమజ్జనాన్ని ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినాయకులను నిమజ్జనం చేసే సందర్భంలో, ఆయా మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిమజ్జన ఊరేగింపులో వెళ్లే చిన్నారులతో, తల్లిదండ్రులు వెంట ఉండాలన్నారు. నిమజ్జన వేడుకల్లో పోలీసుల సూచనలను పాటించాలన్నారు. మద్యం సేవించి వినాయక నిమజ్జనాల్లో పాల్గొనరాదని, వినాయక నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా, నిర్వాహకులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

ఖమ్మం జిల్లా అభ్యుదయ పద్మశాలి సంఘం , రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహార దినుసుల కిట్లు , దుప్పట్లు పంపిణీ

టీ మీడియా, సెప్టెంబర్ 8, ఖమ్మం :

మున్నేరు వరద ప్రభావిత ప్రాంతమైన దానవాయిగూడెం బాధితులకు ఆదివారం ఖమ్మం నగరంలోని విజయలక్ష్మి నర్సింగ్ హోమ్ లో ఖమ్మం జిల్లా అభ్యుదయ పద్మశాలి సంఘం , రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆహార దినుసుల కిట్లు , దుప్పట్లను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గౌరవాధ్యక్షుడు వెలిగేటి చంద్రమోహన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మున్నేరు పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చి అనేక ఇల్లు మునిగిపోయాయని అన్నారు. ముఖ్యంగా దానవాయి గూడెం ప్రాంతంలో పద్మశాలి కుల బాంధవులకు జిల్లా రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో వారి వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఆహార దినుసుల కిట్లను , రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్ల కాటి రాజ్ కుమార్ , మాట్లాడుతూ పద్మశాలి కుటుంబ లకు కుటుంబాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని , అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు అప్పల శ్రీనివాస్ , వేముల బాలరాజు , గుంటి నగేష్ , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండా పద్మ , జంజిరాల విజయశాంత , ఉదారి మాధవి , జల్లా వెంకటేశ్వరరావు , గజేంద్రుల నాగేశ్వరావు , బిక్షం , ముల్కా సురేష్ , రచ్చ రామారావు , ఉదారీతేజ , కిరణ్ , శంకర్ , మార్తా రమేష్ తదితరులు పాల్గొన్నారు

ముదిగొండ మండల తహసీల్దార్‌గా సునిత ఎల్జిబెత్

టీ మీడియా, సెప్టెంబర్ 8, ముదిగొండ :

మండల తహశీల్దార్ గా సునిత ఎల్జిబెత్ భద్రాద్రి కొత్తగూడెం డిప్యూటీ తహశీల్దార్ గా బాధ్యతలు నిర్వహించి ప్రమోషన్ పై ముదిగొండ మండల తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించనున్న సునిత ఎల్జిబెత్

జర్నలిస్టులు ఎవరో ఇలా గుర్తించండి

టీ మీడియా, సెప్టెంబర్ 8, ఖమ్మం బ్యూరో:

హైదరాబాద్ లోని జర్నలిస్టు ల సొసైటీ కి ఇళ్ల స్థలం అప్పగించడంశుభపరిణామం.ధన్యవాదములు.అర్హులు కు ఇస్తాము అనడం సంతోషం. జర్నలిస్ట్ ఎవరు..? ముసుగుదారుడు ఎవరు అన్నది ఎలా గుర్తించాలి అని సి యం గారు అనడం బాధాకరం.

ఇలా గుర్తించండి

-అక్రిడెషన్ కార్డు కావాలి అంటే యాజమాన్యం ప్రతిపాదన ఎత్తి వేయండి

-2021 కేంద్ర ప్రభుత్వం గైడ్ లైన్ ల కు అనుగుణంగా ఉన్న డిజిటల్ మీడియా ,2024 ఆర్ ఎన్ ఐ నిబంధన ల కు అనుగుణంగా ఉన్న ప్రింట్ /ఎలక్ట్రానిక్ మీడియా సంస్థ లు రాష్ట్ర /జిల్లాసమాచార శాఖల వద్ద నమోదు కు ఆదేశాలు ఇవ్వండి. అది కూడ ప్రత్యేక ఫార్మేట్ లొ ఆన్లైన్ లొ ఎవరు అయినా చూసే విధంగా..ఉండా లి.జీ ఎస్ టి లైసెన్సు,లేబర్ లైసెన్సు కంప ల్సరీ చేయండి.

-ప్రింట్ కి అనుమతులు పొంది పిడి ఎఫ్ లు మాత్రమే తీస్తున్న వారిని జాబితా నుండి తొలగించి వారి అనుమతి రద్దు కు కేంద్రం కు రాయండి.

-కేంద్ర ప్రభుత్వ నిబంధన ల కు అనుగుణంగా లేని డిజిటల్ మీడియా వారు ఛానల్ /మీడియా అని పేరు పెట్టు కొంటే అదే నిబంధన ల కు అనుగుణంగా చర్యలు తీసుకొవాడా నికి స్థానిక పోలీస్ కి ఆదేశాలు ఇవ్వండి.నిబంధనలు కు విరుద్ధం గ మీడియా పేరుతో నడి పే..వారు ఎమ్మెల్యే, ఎమ్మెల్సి అయినా చర్యలు తీసుకోండి.

జర్నలిస్ట్ ల గుర్తింపు కోసం

- కనీసం ఏడాది పాటు డిజిటల్ /ప్రింట్ /ఎలక్ట్రానిక్‌లో పని చేసిన వారు.అది కూడా (జీ ఎస్టీ లైసెన్సు ఉన్న మీడియా సంస్థలో) వారు రాసిన వార్తలు క్లిప్పింగ్ లు /చేసిన వార్త ల వీడియోలు..వాయిస్ తో ఉన్నవి.ఫోటో /వీడియో గ్రాఫర్ లు అయితే తీసిన ఫోటోలు /వీడియో లు కొన్ని.. డెస్క్ జర్నలిస్ట్ లు అయితే...వాళ్ళు ఎడిట్ చేసిన పేజీ లు, ఇతరత్ర గుర్తింపులు (డ్యూటీ ఫోటోలు),ఏడాదిలో పొందిన ఎన్నికలు /వి ఐ పి అధికార కార్యక్రమంలో పొందిన పాస్‌లు /స్థానిక తహసీల్దార్ /స్టేషన్ నుండి ఇతను జర్నలిస్ట్‌గా ఫలాన మీడియా నుండి పని చేశారు అన్న ధ్రువీకరణ లాంటిది తీసుకొనే విధంగా ఆదేశాలు ఇవ్వండి

సంక్షేమం విషయంలొ

ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డులు, బస్ పాస్‌లు లాంటివి..జర్నలిస్ట్ ల కుటుంబంలో ఎవరు అయినా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న /రిటైర్ అయ్యి పింఛన్ పొందుతున్న వారిని అనర్హులు చేయండి.వారికీ జర్నలిస్ట్‌గా ప్రభుత్వ గుర్తింపు మాత్రమే ఇవ్వండి. ఏ మీడియా లో లేక పోయిన సంఘం నాయకులుగా చలామణి అయ్యే వారిని గుర్తింపు ఇవ్వవద్దు.

సూచనలు :పైవి అన్ని చేయాలి అంటే సమాచార పౌర సంబంధాల శాఖలు అన్ని స్థాయిల్లో పటిష్టం చేయాలి.

నోట్ :నావి ప్రభుత్వంకు సూచనలు మాత్రమే, డిమాండ్‌లు కావు.

ఇట్లు
శనగపాటి మురళికృష్ణ
ఇండిపెండెంట్ జర్నలిస్ట్
టి మీడియాకుటుంబం
8919710365

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

టీ మీడియా ,సెప్టెంబర్ 8, ఎండపల్లి :

కొత్తపేట గ్రామంలోని జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో 2001-22, సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు,22 సంవత్సరాల తర్వాత కలుసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు విద్య బోధించిన గురువులు ప్రధానోపాధ్యాయులు రాజయ్య,సమ్మయ్య,రవీందర్, శంకర్,వేణుగోపాల్,సత్యం, చంద్రమౌళి,వనజ,ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి షాల్వాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పూర్వ విద్యార్థి సత్యం మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా ఎక్కడెక్కడో ఉన్న విద్యార్థులందరి వివరాలు తెలుసుకొని కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని.అందరూ కొన్ని సంవత్సరాల తరువాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా సత్యం కు రమకు,తోటి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ,ఈ పాఠశాలలో చదువుకోవడం గురువుల బోధన వల్ల మేము ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నామని ఉద్యోగాలల్లో,వ్యాపారంలొ, రాజకీయంగా,సామాజికంగా ఉన్నత స్థితిలో ఉన్నామని అన్నారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు తెచ్చుకుంటూ ఆనందంగా గడిపారు.తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కి 15000,వేల రూపాయలు తో పాటు టైమ్ ను సూచించే అలారం ను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పంచాయతీ సెక్రటరీ గోమతి, తాజా మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు,సీనియర్ పాత్రికేయులు వైద్యా వెంకటేష్,పాల్గొన్నారు.పూర్వ విద్యార్థులు వి అశోక్ కే సతీష్ బి రమేష్ పి లక్ష్మణ్ ఎస్ శ్రీనివాస్,కుమార్ నిమ్మ దేవేందర్, విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్నారు.

ఇల్లుకూలిన బాధితులకు గౌసుద్దీన్ సాయం

టీ మీడియా, సెప్టెంబర్ 08,కారేపల్లి :

కారేపల్లి భరత్‌నగర్ కాలనీ వర్షాలకు ఇల్లుకూలిన బాధితుడుకు బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్ ఆదివారం ఆర్థిక సాయం చేశారు. వారంరోజులుగా ఎడతెరిపి లెని వర్షాలతో మట్టిగోడలు కూలి చలివేంద్రం లక్ష్మినారాయణ కుటుంబం ఇబ్బందులు పడుతుంది.విషయం తెలుసుకున్న గౌసుద్దీన్ తన దాతృత్వాన్ని చాటుతూ రూ.3వేల నగదు బాధిత కుటుంబానికి అందజేశారు. తుఫాన్‌తో కూలి పనులు లేని దశలో పేదలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని 30 మంది పేదలకు గౌసుద్దీన్ నిత్యావసర వస్తువులను అందజేశారు. నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తున్న గౌసుద్దీన్ సేవలను రాజకీయాలకు అతీతంగా ప్రశంసిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఖలిలూల్లాఖాన్, చెవుల అనిల్‌కమార్, ఉదయ్, నరేష్, అబ్ధుల్ వాయబ్. కాంతయ్య, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అశోక్ కుంటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సాంబాని

టీ మీడియా, సెప్టెంబర్ 8,పెనుబల్లి :

మండల పరిధిలోని ఎడ్లబంజర గ్రామానికి అశోక్ కన్న సతీమణి పద్మ శ్రీ ఇటీవల కన్నుమూశారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్. అశోక్ కన్న మనోధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో బై రెడ్డి మనోహర్ రెడ్డి.పెద్దబోయిన దుర్గాప్రసాద్. రామిశెట్టి రాజశేఖర్. సమీర్.సమ్మయ్య తదితరులు ఉన్నారు.

మహేష్‌కుమార్ నియామకం పట్ల హర్షం

టీ మీడియా, సెప్టెంబర్ 8,కారేపల్లి :

గౌడ కులస్తుల ఐక్యతతోనే రాజకీయ, శాసన పదవులు సాధించుకోగల్గుతామని గౌడ సంఘం కారేపల్లి మండల అధ్యక్షులు పొలగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం కారేపల్లిలో జనహక్కుల పోరాట సమితీ(మోకు దెబ్బ) సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు బమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు కాంగ్రెస్ లోనే సముచిత స్థానం లభిస్తుందని మరోసారి నిరూపితమైందన్నారు. రాజకీయంగా గౌడలు ఎదగాలని దాని ద్వారా శాసన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతకు ముందు మోకు దెబ్బ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తాళ్లూరి చంద్రయ్య, చీమలదారి సత్యం, బోర్ల వెంకన్న, పాసిన్ని నాగేశ్వరరావు, మామిళ్ల శ్రీను, కాసగాని రామారావు, గడ్డమీద రామారావు, శేషయ్య, ఆరెల్లి రవి, నర్సయ్య, మామిళ్ల శ్రీను తోడేటి రమేష్, పానుగంటి విజయ్, గాదె సుబ్బయ్య, నవీన్, సూరి తదితరులు పాఅల్గన్నారు.

అమరవీరుల ఆశయాల సాధన కోసం కృషి చేస్తాం

టీ మీడియా, సెప్టెంబర్ 8,పెనుబల్లి :

మండల పరిధిలోని లంకాసాగర్ గ్రామంలో బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి సభను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించరు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన సీపీఎం జిల్లా నేత చలమాల విఠల్ రావు మాట్లాడుతూ అమరవీరుల ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాయం తిరుపతిరావు,కండె సత్యం,చిరంజీవి,మిట్టపల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన మార్కెట్ కమిటి చైర్మెన్

టీ మీడియా, సెప్టెంబర్ 8,వెల్గటూర్:

మండల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,వైఎస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,కమిటీ సభ్యులు, ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో విప్ లక్ష్మణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు.ఈ కార్యక్రమంలొ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలే%శీ%దర్ రెడ్డి,మద్దుల గోపాల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిండిన పులి చెరువు

టీ మీడియా ,సెప్టెంబర్ 8, పెద్ద దోర్నాల:

పెద్ద దోర్నాల్లోని నల్లమల అభయారణ్యం లోని పులి చెరువుకి భారీగా వర్షపు నీరు చేరింది దీంతో అభయారణ్యంలోని జంతువులకు. నీటి సమస్య ఉండవని దోర్నాల ఫారెస్ట్ రేంజర్ వై .విశ్వేశ్వరరావు. తెలిపారు పులి చెరువుకి భారీగా నీరు చేరడంతో కళకళలాడుతున్న . పులి చెరువు.

వాగును పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా

టీ మీడియా, సెప్టెంబర్ 9, తల్లాడ:

పినపాక - వెంకటాపురం మధ్యలో ఉన్న వాగుకు వరదల వలన భారీగా నీరు చేరడంతో రోడ్ ఇరువైపులా నీరు ప్రవహించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుండటంతో వాగును ఎమ్మెల్యే మట్టా దయానంద్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.చేపట్టాల్సిన చర్యలు, మరమ్మత్తుల గురించి అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు , ఎమ్మార్వో, యంపీడీవో, అర్.ఐ పోలీసు అధికారులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సాకల వాగును మండలంలోని నారాయణ పురం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ పర్యటించారు. తల్లాడ - నారాయణపురం మధ్యలో ఉన్న సాకల వాగుకు వరదల వలన భారీగా నీరు చేరడంతో లోటట్టు ప్రాంతాల్లో ఉన్న సుమారు 20 ఇళ్లు జలమయమయ్యాయి వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా దయానంద్ గారు అధికారులను అప్రమత్తం చేశారు. జె సి బి తో వరద నీరు వెళ్లేలా చర్యలు చేపట్టారు. అవసరం అయితే అక్కడున్న ప్రజలకు పునరావాసం కల్పించాలని అధికారులకు తెలియజేశారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని , ప్రజలకు అందుబాటులో వుండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు , ఎమ్మార్వో, యంపీడీవో, అర్.ఐ పోలీసు అధికారులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతన్ కల్ గ్రామంలో మండలంలోని నూతన్ కల్ గ్రామంలో ..ఎస్ టి (ఎరుకల) కాలనీ ,బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ లలో ఎమ్మెల్యే డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ పర్యటించారు. గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షాకాలంలో రోడ్లపైకి , ఇళ్లలోకి నీరు చేరుతున్నాయని, గత పాలకుల పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసారని ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో తిరిగి అన్ని కాలనీలను పరిశీలించారు, త్వరలోనే గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థను నిర్మించేలా చర్యలు చేపడతామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్థులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆదుకున్న కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా, సెప్టెంబర్ 8, అశ్వారావుపేట ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలో ఉన్న చెరువులు బావులు కుంటలు వరదలకు పొంగి పొర్లతుండగా అడుగు తీసి అడుగు వేయనంత గా అబ్బుగూడెం గ్రామం లో వర్షపు నీరు ఎగువ వైపునుంచి దిగువ వైపుకు అధికంగా రావడం వల్లా కొంత మేరకు ఇండ్లు నీట మునిగిపోయాయి .ఇంటి నిండా వర్షపు నీరు చేరుకొని వంట చేసుకోవడానికి కూడా ఇబ్బందికరంగా ఉండి నిద్రిస్తున్న సమయంలో మట్టి గోడలు నాని మీద పడే పరిస్థితి ఉందని పలువురు ఇబ్బందులు పడుతున్నరని విషయం తెలుసుకొని గణించి ఆ కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు మరకల లక్ష్మారెడ్డి ఉండటానికి వసతులు కల్పించి వారికి భోజనాలు ఏర్పాటు చేశారు బాధిత కుటుంబాలు కడుపు నిండిన భోజనం చేసిన తరువాత అన్నదాత సుఖీభవ అంటూ వారికి ధన్యవాదాలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి, తుంపురి శ్రీకాంత్,ఓరుగంటి పిచ్చారావు,మొగిలి వెంకటేశ్వరరావు,గుడిమెట్ల శ్రీను,మిద్దె నరసింహారావు, మహంకాళి వెంకటి,గుడిమెట్ల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

కొట్టుకు పోయిన కల్వర్టు

టీ మీడియా ,సెప్టెంబర్ 8, పెద్ద దోర్నాల :

దోర్నాల మండలంలోని గంటవాని పల్లె వెళ్లే రోడ్డు కల్వర్టు సట్టా. ఒక సైడ్ కొట్టుకొని పోయింది.ఆ గ్రామానికి వెళ్లే ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులు పడవలసి వచ్చింది. ఇటీవలకురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల కల్వర్టు. ఆ గ్రామానికి ఆటోలు గాని వాహనదారులు గాని వెళ్లలేని పరిస్థితి. ఇప్పటికీ ఆ రోడ్డు కల్వర్టు సట్టా పై నీరు వస్తూనే ఉంది. గతంలో అనేకసార్లు ప్రభుత్వానికి చెప్పిన బ్రిడ్జ్ నిర్మిస్తారని చెప్పారు. కానీ ఇంతవరకు ఆ బ్రిడ్జిని పట్టించుకున్న వారే లేరని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా దెబ్బ న రోడ్డు కల్వర్టు సట్టాను . తా త్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు. అయితే ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షానికే అవి దెబ్బతిని రోడ్లు గుంతలమయం అవుతు న్నాయి. కల్వర్టులు, రోడ్లు దెబ్బతిన్నాయి. అవి నేటికీ మరమ్మ తులకు నోచుకోలేదు. దీంతో ద్విచక్రవాహనదారులు, ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ రోడ్లు మరింత దెబ్బతిని గుంతల మయం అవుతున్నాయి.

మెగా హెల్త్, బ్లడ్ డొనేషన్ క్యాంపు

- **ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి**

టీ మీడియా ,సెప్టెంబర్ 8,వెల్గటూర్:

పైడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసినమెగా హెల్త్,రక్త దానం క్యాంపు ఆదివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.అనంతరం తెలంగాణ జానపద కళాకారుల సంఘం ద్వారా 10 మంది కోలాటం ఆడే మహిళలకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పైడిపల్లి గ్రామ ప్రజలు మరియు చుట్టూ ప్రక్కన ఉన్న గ్రామాల ప్రజలు ఇట్టి హెల్త్ క్యాంపును వినియోగించుకోవాలని సూచించారు. వర్ష కాలంలొ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఎవ్వరు భయపడాల్సిన అవసరం లేదనీ, ప్రభుత్వ ఆసుపత్రిలో,మందులు,టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ ఆసుపత్రిలో అనుభవం కూడిన వైద్యులు వున్నారని , ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజలు వెళ్ళాలని,వైద్య పరంగా ఎటువంటి అవసరం ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చని అదే విధంగా గ్రామం లొని గంగమ్మ తల్లి దేవాలయం మరియు ఇతరత్రా సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ధర్మపురి ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరికి కష్టం ఉన్న నేరుగా వచ్చి నన్ను కలవవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపత్రి శైలందర్ రెడ్డి, వెల్గటూర్ తాజా మాజీ సర్పంచ్ మెరుగు మురళీధర్ గౌడ్, ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి,గోపాల్ రెడ్డి,కార్యకర్తలు నాయకులు పోలీస్ సిబ్బంది అధికారులు హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గణనాధునికి ఘనమైన పూజలు

టీ మీడియా ,సెప్టెంబర్ 8 ,అశ్వారావుపేట ప్రతినిధి:

అగజానన పద్మార్గం,గజానన మహర్నిషం,అనేక దంతం భక్తానాం,ఏకదంతం ఉపాస్మహే.. అని గణనాథుని భక్తిశ్రద్ధలతో పర్వదినాన్ని పురస్కరించుకున్న సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామం లో వినాయక చవితి వేడుకలను పూజా భక్తితో పిల్లలతో పెద్దలతో గ్రామ ప్రజలతో ఉదయం నుంచే మండపాలలో కోలాహలంతో నిండిపోయింది భక్తి పూజకు కావాల్సిన సామాగ్రి పూలు,పండ్లు,ఫలహారాలతో, మండపాలలో సందడి వాతావరణాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా గణనాథుని పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెయిన్ రోడ్ లో ఉన్న యూత్ కమిటీ సభ్యులు మరియు ఎస్టి కాలనీలో ఉన్న యూత్ కమిటీ సభ్యులు పోతిని శ్రీను, బూరుగు నాగరాజు,కురం కార్తీక్,కురం ప్రదీప్,కురం బన్నీ, కురం నరసింహారావు, బూరుగు బాలరాజు,బూరుగు నవీన్,రాస నవీన్,కమిటీ మెంబర్లు మొదలగువారు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతి

టీ మీడియా, సెప్టెంబర్ 8, మహానంది:

విద్యార్థులు తన ఉపాధ్యాయులతో నిర్వహించుకునే ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతిని మిగుల్చుతుందని యం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కె. లక్ష్మణరావు తెలిపారు. 2013-18 సంవత్సరపు విద్యార్థులు ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బాల్యంలో తల్లిదండ్రులు గురువులైతే విద్యాబోదనతో పాటు సమాజంలో మెలకువలను నేర్పేది ఉపాధ్యాయులని అన్నారు. డా. మరియదాస్ మాట్లాడుతూ.. పట్టుదలతో చదివి ప్రతి ఒక్కరు మంచి జీవితాన్ని పొందాలని, ముున్ముందు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు పాఠశాలకు ఫోర్టబుల్ స్పీకర్ ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ ,గోవింద్, నీలం వెంకటేశ్వర్లు, హజీబాష, ప్రసాద్ , పద్మావతి, భారతి, జమాలమ్మ, పూర్వ విద్యార్థులు సిద్ధార్థరెడ్డి, మనోజ్ , చిన్నసాయినాథ్ ,మక్బుల్ , రఘ్ , శ్రావణి, కల్పన, జాహ్నవి,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల కోలాటం ప్రదర్శన

టీ మీడియా, సెప్టెంబర్ 8, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వినాయక చవితి సందర్భంగా రెండవ రోజు ఆదివారం గణనాథునికి పూలతో అలంకరణ చేసి, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ, శ్రీ సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో, చిన్నారులతో కోలాటం ప్రదర్శన రాత్రి నిర్వహించారు. ఈ చిన్నారుల కోలాటం ప్రదర్శన ప్రజలు, భక్తులను ఆకట్టుకుంది.

క్షేత్రస్థాయిలో నష్టం వివరాల సేకరణ

-ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

టీ మీడియా, సెప్టెంబర్ 8, ఖమ్మం బ్యూరో:మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో నష్టం వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఆదివారం కాల్వోడ్డు, జూబ్లీక్లబ్, రజబ్‌అలీ పార్క్ ఏరియా, జూబ్లీపురా, మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో కలెక్టర్ పర్యటించి, బాధితులతో మాట్లాడారు. ఇటీవల వచ్చిన వరద ఎన్నడూలేని విధంగా జూబ్లీ క్లబ్ వరకు రావడానికి గల ప్రధాన సమస్యలను పరిష్కరించడం కోసం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులు, చిరు వ్యాపారులతో మాట్లాడి వరద ముంపు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో లేని విధంగా వర్షం బీభత్సం సృష్టించిందని, పలు కుటుంబాలకు ఆస్తి నష్టం అపారంగా జరిగిందని బాధితులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని జరిగిన నష్టం వివరాల సేకరణ ప్రక్రియ చురుగ్గా కొనసాగుతుందని చెప్పారు. మున్నేరు వరద బాధితుల సమగ్ర సమాచారం వేగవంతంగా ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఇబ్బందులు, రోడ్డులు, సైడ్ కాలువలు, విద్యుత్ లైన్ లు, వివిధ మౌలిక సదుపాయాలను ప్రాథమిక అంచనాలతో తక్షణ మరమ్మత్తులు పూర్తి చేస్తామన్నారు. పర్యావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ప్రకృతి విపత్తులు అసాధారణ స్థాయిలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని అన్నారు. వాతావరణ శాఖ చెప్పిన సూచనల ప్రకారం మున్నేరు ఎగువన ఉన్న వర్షభావం వల్ల ముందస్తు ముప్పులను గమనించి మున్నేరు పరివాహక లోతట్టు ప్రాంతాలలో ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు రావాలని కోరుతూ ఇంటింటి తిరిగి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. దయచేసి అధికారులకు, సిబ్బందికి మున్నేరు ముంపు ప్రదేశాల స్థానికులు సహకరించాలని కలెక్టర్ అన్నారు. రానున్న నాలుగైదు రోజులు వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం, సీజనల్ వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ తదితరులు ఉన్నారు. ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు, ప్రభుత్వ చర్యలతో పరిస్థితులు యథాస్థితికి వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పట్టణ ప్రాంతంతో పాటు, గ్రామీణ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతాండ, పోలేపల్లి, తనగంపాడు, కస్నాతండా, తీర్థాల గ్రామాల్లోని పలు ప్రాంతాలు భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయాయని ఆయన అన్నారు. 65 మంది పంచాయతీ కార్యదర్శులను ముంపు ప్రాంతాలకు కేటాయించామన్నారు. పంచాయతీ కార్యదర్శులను వారికి కేటాయించిన ప్రాంతంలోనే నిరంతరం అందుబాటులో ఉంటూ బాధితులకు సేవలకై ఆదేశాలిచామన్నారు. 195 మంది పారిశుద్ధ్య కార్మికులు, అదనంగా 327 మంది ప్రయివేటు, ఇతర కార్మికులను సేవలకు ఏర్పాటుచేసామన్నారు. 62 ట్రాక్టర్లు, 36 ట్రాక్టర్ ట్యాకర్లు, 31జేసిబిలు, 31 డోజర్లు పూర్తి స్థాయిలో పార